శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన కార్తీక్



**నెల్లూరు అర్బన్, ఆగస్టు 14, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా నూతన జాయింట్ కలెక్టర్‌గా కె. కార్తీక్ బుధవారం ఉదయం కలెక్టరేట్‌లోని వారి చాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. విజయనగరం జిల్లా జాయింట్ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తూ నెల్లూరుకు బదిలీపై వచ్చిన జాయింట్ కలెక్టర్ కార్తీక్‌కు జిల్లా రెవెన్యూ అధికారి లవన్న ఘన స్వాగతం పలికారు. అనంతరం జేసి ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జెసి కార్తీక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించి జిల్లా అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు.

## రాష్ట్రంలోనే కందుకూరు మున్సిపాలిటీని ఆదర్శంగా నిలపడమే లక్ష్యం



**కందుకూరు, ఆగష్టు 14, ప్రభాతవార్త :** కందుకూరు మున్సిపాలిటీని సుందరంగా, ఆదర్శంగా నిలపడమే తన లక్ష్యమని ఆదిశగా ఎప్పటి నుండే ప్రణాళికలు సిద్దం చేశామని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో పూర్తిగా సిమెంట్ రోడ్లు, సైడ్ కాలువలు నిర్మించి తద్వారా స్వచ్ఛ కందుకూరుగా మార్చాలన్న పట్టుదలతో పని చేస్తామని చెప్పారు. కందుకూరు పట్టణంలోని ఉప్పుచెరువు వద్ద శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయం దగ్గర నుంచి కోవూరురోడ్డులోని అగపేచర్చి వరకు డ్రైనేజీ కాలువ నిర్మాణానికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం ఉదయం భూమి పూజ చేశారు. మొత్తం అంచనా విలువ 26.10 లక్షలు కాగా ఆ నిధులతో రోడ్డుకు రెండు వైపులా 630 మీటర్ల దూరం సైడు కాలువలు, మధ్యలో ఎనిమిది చోట్ల పైపు కల్వర్టులు నిర్మించనున్నారు. పట్టణంలో ఎక్కడా అపరిశుభ్ర వాతావరణం అనేది కనిపించకూడదని అధికారులను ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఆదేశించారు. అవసరమైన చోట్ల సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించారు. పక్కనే ఏకలవ్యనగర్‌లో, ఎస్టీ కాలనీ వాసుల కోరిక మేరకు కొత్తగా ఏర్పాటు చేసిన రోడ్డును, కాలువ పూడిక తీత పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. అంతకముందు శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో ఎమ్మెల్యే నాగేశ్వరరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కేవీ కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు ఉన్నం వీరాస్వామి, చిలకపాటి మధు, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, కూనం నరేంద్ర, వడ్డేళ్ళ రవిచంద్ర, చుండూరి శ్రీను, మధు, యర్రా మునలయ్య, షేక్ నాగూర్, వేముల ప్రసాద్, సవిడిపోయిన వెంకటకృష్ణ, ముచ్చు వేణు, పులి నాగరాజు, కంసాని మయూరి, భవనాసి వెంకటేశ్వర్లు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## తహసిల్దారుని కలిసిన టిడిపి నేతలు



**బుచ్చి ఆగష్టు 14 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం తహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లుని టిడిపి నేతలు వింజం రామానాయుడు, చెంబేటి ప్రసాద్, దశరధ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాకప్పి సన్మానించారు. మండలంలో అనేక రెవిన్యూ సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించాలని వారు కోరారు.

## స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పి



**నెల్లూరు క్రైం, ఆగస్టు 14, ప్రభాతవార్త :** పోలీసు కవాతు మైదానంలో గురువారం నిర్వహించనున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను జిల్లా ఎస్పి కృష్ణకాంత్ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ కవాతుని స్వయంగా పరిశీలించి పెరేడ్ బాగుందని మెచ్చుకున్నారు. ఇదే స్ఫూర్తితో కూడా పెరేడ్ రెట్టింపు ఉత్సాహంతో చేయాలని సూచించారు. జెండా వందనంనకు విచ్చేసే ముఖ్య అతిధి, అతిధులు గౌరవార్ధం ఇచ్చే వందన సమర్పణ విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. జెండా వందనంనకు విచ్చేసే ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, స్వాతంత్ర సమరయోధులు, విద్యార్థులు, ప్రజలకు సరియైన సదుపాయాలు, బందోబస్తు, భద్రతపై పలు సూచనలు, కట్టు దిట్టమైన బందోబస్తు ఏర్పాట్లతో భద్రతా పరంగా ఎటువంటి అసౌకర్యం లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ తగిన భద్రత చర్యలు తీసుకోవాలని ఆదేశాలు, ప్రతి ఒక్కరినీ డిఎఫ్ ఎండి ద్వారా తనిఖీ చేసి పంపాలని, పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వేడుకల మొదలు కార్యక్రమం నుండి చివరి వరకు జరుగు అన్ని అంశాలను ఆయన పరిశీలించారు. వాహనాల పార్కింగ్ నిర్వహణపై అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్‌కు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. ఈ పరిశీలనలో ఎస్‌పి వెంట అదనపు ఎస్పిలు సిహెచ్ సౌజన్య, శ్రీనివాస రావు,



ఎస్‌బిడిఎస్‌పి శ్రీనివాసరావు, ఏఆర్‌డిఎస్‌పి వెంకటేశ్వరరావు, హోంగార్డ్స్ డిఎస్పి సంకురయ్య, ఆర్ఐలు హరిబాబు, రాజారావు, అంకమరావు, హెచ్‌జి ఆర్ఐ నాగరాజు, ఆర్ఎస్ఐలు, ట్రాఫిక్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మదనపల్లి ఫైల్స్‌కి మించి సర్వేపల్లి ఫైల్స్



**నెల్లూరు అర్బన్, ఆగస్టు 14, ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కలెక్టర్ ఓ. ఆనంద్‌కు ఆధారాలతో వైసిపి ఐదేళ్ల పాలనలో లెక్కలేవన్ని భూ కుంభకోణాలు చేసిందని కోట్లాది రూపాయల విలువైన పేదల భూములను అన్యాక్రాంతం చేసిన కాకాణి అండ్ బ్యాచ్ చేస్తారని ప్రభుత్వ భూములను కూడా పట్టాగా చూపి పరిహారం కాజేసిన వైసిపి ఘనులు కాకాని అని ధ్వజమెత్తారు. ప్రతి సమస్యను ఓపికగా విని న్యాయం చేస్తానని హామీ ఇచ్చిన కలెక్టర్ ఆనంద్, రోడ్లు, రైల్వే లైన్ల సంబంధిత భూపరిహారం పంపిణీలో జరిగిన లోపాల పైనా వెల్లువెత్తిన వినతులు కాకాణి అండ్ బ్యాచ్ దందాతో పేద రైతులు కోల్పోయిన ప్రతి రూపాయిని వడ్డీతో సహా కక్కిస్తామని స్పష్టం చేస్తారు. కలెక్టర్ ఆవరణతో మీడియా సోమిరెడ్డి మాట్లాడుతూ ఐదేళ్ల వైసిపి పాలనలో సర్వేపల్లిని కాకాణి అండ్ బ్యాచ్ భూ కుంభకోణాలకు అడ్డాగా మార్చిందని అక్రమాలు వెలులోకి వస్తాయని మొన్న సబ్ కలెక్టర్ కార్యాలయాన్నే తగలబెట్టిన ఘటన మదనపల్లి ఫైల్స్ పేరుతో పాపులర్ అయ్యింది. అంతకు ముందే సర్వేపల్లికి సంబంధించి కోర్టులో ఫైళ్లను లేపేసిన ఘటన కూడా చాలా ప్రాచుర్యం పొందింది. కోర్టులోని ఫైళ్లే లేపేసిన పెద్దమనుషులకు ఇక ఈ అమాయక గిరిజనులు, పేదల భూములు ఒక లెక్కా అని సోమిరెడ్డి అన్నారు. శాశ్వత భూ హక్కు చట్టాన్ని దుర్వినియోగం చేసి కోట్లాది రూపాయిలు విలువైన వందల ఎకరాల భూములను కాకాణి అండ్ బ్యాచ్ అన్యాక్రాంతం చేసింది. బినామీ పేర్లతో చేసిన ప్రతి అక్రమ వ్యవహారం వెనుక కాకాణి హస్తం స్పష్టంగా ఉందని తెలిపారు. వైసిపి పాలనలో ఎమ్మెల్యే మంత్రి సహకారం లేకుండా సర్వేపల్లి నియోజకవర్గంలో ఇంత భారీ స్థాయిలో భూ ఆక్రమాలు జరిగే అవకాశమే లలేదు అని అన్నారు. రామదాసుకండ్రిగ పరిధిలో మూడు దశాబ్ధాల క్రితం సిజేఎఫ్ఎస్ ద్వారా పేదలకు 122 ఎకరాలు పంపిణీ చేశారు. వాటిలో పోర్టు రోడ్డుకు పక్కను ఉండే అత్యంత విలువైన 57 ఎకరాల భూములను రూ. 15 లక్షల చెప్పున హస్తగతం చేసుకున్నారు. కేవలం రూ. 9 కోట్లు చెల్లించి బినామీ కంపెనీ పేరుతో ఏపీఐఐసి ద్వారా పొందారు. ఆ ప్రాంతంలో ఎకరా భూమి రూ. కోటికి పైగా పలుకుతోంది. అమాయక రైతులను బెదిరించి రూ. 15 లక్షలకే తీసేసుకున్నారు. జీకేఎస్ ఇండస్ట్రీయల్ అండ్ సప్లై చైన్ మేనేజ్మెంట్ ప్రైవేటు లిమిటెడ్ అనే బీనామీ కంపెనీ పెరుతో కాకాణి అల్లుడు ఆ భూములను హస్తగతం చేసుకున్నారు. కాకాణి అల్లుడు ఇచ్చిన రూ. 9 కోట్లను ఊరిబిండి ప్రభాకర్ రెడ్డి ఏపీఐఐసికి చెల్లించారనేది బహిరంగ రహస్యం తోడేరురెడ్డి కుటుంబ ప్యామిలీ అకౌంట్ నుంచే ఊరిబిండి ప్రభాకర్ రెడ్డికి నగదు చేరింది. పేద రైతుల గొంతు కోసిన ఈ అక్రమ వ్యవహారంలో ఎవరూ తప్పించుకోలేరు. ప్రతి రైతుకు న్యాయం జరిగిన ఒక్కో కుటుంబం రూ. కోటి విలువైన ఆస్తికి అధిపతులు కావాలని కోరుకుంటూనానని సోమిరెడ్డి తెలిపారు. సర్వేపల్లి పంచాయితీ లింగంగుంటలో గిరిజనులకు ఇచ్చిన 6.27 ఎకరాలకు సంబంధించిన పట్టాలను సాయం పేరుతో కాకాణి సన్నిహితులు లాగేసుకున్నారు. ఇప్పుడు ఆ భూములను ఎకరా రూ. 35 లక్షల చొప్పున కంపెనీలకు అమ్మేసుకుని సొమ్ము చేసుకున్నారు. కాకాణి గోవర్ధన్ రెడ్డికి బినామీ అయిన నాయకుడే ఈ గిరిజనుల గొంతు కోశాడు. పేదలకు ఆ భూమి అయినా దక్కాలి లేదంటే రూ. 35 లక్షలు వడ్డీ సహా ప్రతి గిరిజన కుటుంబానికి చెల్లించాలి. మనుబోలు మండలం కొమ్మలపూడిలో చెందులూరు శీనయ్య కుటఉంబం కాకాణికి మరో బినామీ చెన్నై కోల్‌కత్తా జాతీయ రహదారికి పక్కనే 20.68 ఎకరాల ప్రభుత్వ భూములను చెందులూరు శీనయ్య కుటుంబం పేరుతో కబ్జా చేశారు. పొదలకూరు మండలం సూరాయపాలెంలో



36 ఎకరాల మేత పొరంబోకు భూములను నలుగురు పెద్ద రెడ్ల పేరు తో రికార్డుల్లో ఎక్కించారు. ఈ అక్రమాలన్నింటికి సంబంధించిన ఆధారాలను జిల్లా కలెక్టర్‌కు బాధితులు అందించారు. అక్రమాలకు పాల్పడిన వా రిని బొక్కలో తోయకపోతే మాఫియా మరింత చెల రేగిపోయే ప్రమాదముంది అని తెలిపారు. కాకాణి మాత్రం కరోనా ప్యా లెస్ కట్టుకుని ఏసిల్లో ఉంటాడు. పేదల సంతోషంగా మూడు పూ ట్లా అన్నం తినడం కూడా ఆయనకు ఇష్టం లేదు. భూ అక్రమాల పై ఇప్పటికే సిఎం నారా చంద్రబాబు నాయుడుకి ఫిర్యాదు చేశాం. మదనపల్లి ఫైల్స్‌కు మించి కుంభకోణం జరిగిందని వివరించాం. సమగ్ర విచారణ జరిపి పేదలకు న్యాయం చేయాలని కలెక్టర్‌ను కూడా కోరాం. ఆయన ప్రతి సమస్యను ఓపికగా విన్నారు.

## జిల్లాలో అవసరమైన ప్రాంతాల్లో అమృతధార ప్లాంట్

**కోవూరు,ఆగస్టు 14 ప్రభాతవార్త :** జిల్లాలో ఇప్పటికే వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా అమృతధార పథకంలో భాగంగా 150 ప్లాంట్లను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇటీవల కాలంలో కోవూరు నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలకు హామీ ఇచ్చిన ప్రాంతాల్లో త్వరలో అమృతధార ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. కోవూరు మండలం లేగుంటపాడు పంచాయతీలో బుధవారం వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా అమృతధార పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము తొలిసారిగా ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడం జరిగిందన్నారు. గతంలోనే తాము తమ ఫౌండేషన్ ద్వారా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. తమ కుటుంబంపై నమ్మకంతో జిల్లా ప్రజానీకం నెల్లూరు పార్లమెంట్ సభ్యులుగా తనను, కోవూరు ఎమ్మెల్యేగా ప్రశాంతిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించారన్నారు. ఇప్పటికే కోవూరు నియోజకవర్గంలో వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా 18 వాటర్ ప్లాంట్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తాము ఎన్నికల్లో ఇచ్చిన హామీలను క్రమం తప్పకుండా నెరవేరుస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా అవసరమైతే ప్రజలు కోరితే ఆయా ప్రాంతాల్లో వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు.

**రాజగోపాల్‌రెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలి :** గ్రామాలు స్వచ్ఛ గ్రామాలుగా మారేందుకు లేగుంటపాడు సర్పంచ్ రాజగోపాల్‌రెడ్డిని ఇతర గ్రామాల సర్పంచ్‌లు, నేతలు ఆదర్శంగా తీసుకోవాలని ఈ సందర్భంగా ఎంపీ కొనియాడారు. లేగుంటపాడు గ్రామంలో నిర్మించిన గ్రామ సచివాలయాన్ని ఎంతో నాణ్యతగా.. ఎక్కడా లేని విధంగా తన సొంత డబ్బులు ఈ నిర్మాణంలో వెచ్చించి చొరవ తీసుకోవడం అభినందనీయమన్నారు. ఇటువంటి గ్రామ సర్పంచ్‌ను కలిగిన ఉన్న లేగుంటపాడు ప్రజలు ఎంతో అదృష్టవంతులన్నారు. ఈ సందర్భంగా రాజగోపాల్‌రెడ్డిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లవేళలా ముందుండేది తెలుగుదేశం పార్టీయే అన్నారు. గత ప్రభుత్వంలో జాతీయ రహదారి నుంచి ఇనమడుగు మీదుగా నూతన రహదారి నిర్మాణానికి పార్లమెంట్ నిధులను 90 లక్షలు ఇవ్వడం జరిగిందని, టెండర్ అయిన తర్వాత కూడా ఎందుకు రద్దు చేశారో తనకు అర్థం కాలేదన్నారు. ఈ నిధులు వృథాగా పోకుండా వేరే ప్రాంతంలో ఇవ్వడం జరిగిందన్నారు. రహదారులకు ముందుగా ప్రాధాన్యం ఇస్తామన్నారు. గతంలో వైసీపీ నేత ఒకరు తమ ఇంటికి నాలుగు గేట్లు ఉంటాయని, కుక్కలు ఉంటాయని, వెళ్లడం కష్టమని చెప్పారన్నారు. ప్రస్తుతం తమ ఇంటికి ఉండేది ఒక్క గేటే అని, తమ ఇంటికి ఎప్పుడు ఎవరైనా రావచ్చన్నారు. అంతకుముందు లేగుంటపాడు ఊరి పొలిమేర నుంచి మేళతాళాలు, మంగళవాయిద్యాల మధ్య పూలవర్షం కురిపిస్తూ



లేగుంటపాడు సర్పంచ్ రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వేమిరెడ్డి దంపతులను స్వాగతించారు. ఈ కార్యక్రమంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, సర్పంచ్‌లు అమరావతి, వై. విజయ, పార్టీ సీనియర్ నేతలు కోడూరు కమలాకర్‌రెడ్డి, దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి, నేతలు సనత్‌రెడ్డి, శ్రీకర్‌రెడ్డి, సుజేష్‌రెడ్డి, బాల రవి, సుబ్బానాయుడు, శివారెడ్డి, రవీంద్రరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు నాగరాజు, సునీల్‌కుమార్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, మైనార్టీ నేతలు జమీర్, మసూద్, ఫిరోజ్‌ఖాన్‌తో పాటు బీజేపీ నాయకులు రాఘవేంద్ర, సుబ్బారావు, జనసేన నేతలు గుడి హరిరెడ్డి, మున్వర్ బాషా, అల్తాఫ్, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈలు గౌతమ్, లీలాప్రకాష్, ట్రాన్స్‌కో డీఈ సతీష్, వివిధ శాఖల ఏఈలు పరమేశ్వరలింగం, జగదీష్, మాధవయ్య, వెంకటేశ్వర్లు, తహసీల్దార్ నిర్మలానంద బాబా, మండల విద్యాశాఖ అధికారి -2 వై. చెంచులక్ష్మమ్మ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రమణయ్య, పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు ఉన్నారు.















## లీజు చెల్లించిన వ్యాపారస్తుడ్ని సన్మానించిన కమీషనర్



**బుచ్చి ఆగష్టు 14 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలో ఇటీవల కమీషనర్ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. నగరపాలక పంచాయితీ కి సంబందించిన రూంలకు సంబందించి బకాయిలు పెద్దఎత్తున ఉండడంతో కమీషనర్ రమణబాబు ప్రత్యేకంగా వారిని కలిసి బకాయిలు కట్టాలని కోరా రు.మణి అనే వ్యక్తి లక్షా 50 వేల రూపాయాలు బకాయిలు ఉండగా కమీషనర్ సూచనల మేరకు అవి చెల్లించడంతో ఆయనను శాలువాలు కప్పి చిరుసత్కారం చేశారు. మణిలాంటి వ్యక్తిని అందరు ఆదర్శంగా తీసుకొని పాత బకాయిలు చెల్లించి మున్సిపాల్టీ అభివృద్దికి సహకరించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు చల్లకొలుసు మల్లికార్జున,వైసిపినాయకులు బిట్రగుంట సురేష్, మున్సిపల్ ఆర్ఐ సుధీర్ తదితరులున్నారు.

## బుచ్చిలో బిజెపి కిసాన్‌మోర్చ ఆద్వర్యంలో హర్‌ఘర్ ర్యాలీ



**బుచ్చి ఆగష్టు 14 ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ కిసాన్‌మోర్చ జిల్లా అద్యక్షులు,ఎంపిటిసి చేవూరు వినయ్‌నారాయణ ఆద్వర్యంలో బుచ్చిరెడ్డిపాళెం నగర పురవీధులలో 500 మంది పాఠశాల విద్యార్ధులతో 300 అడుగుల జాతీయ జెండా మరియు త్రివర్ణ పతాకాలలో తిరంగా ర్యాలీ చేయడం జరిగింది. భారతప్రధానమంత్రి నరేంద్రమోడి పిలుపు మేరకు దేశవ్యాప్తంగా హర్‌ఘర్ తిరంగా మరియు తిరంగా ర్యాలీ కార్యక్రమాలు జరుగుతున్నాయి. అందులోభాగంగా గురువారం భారతీయ జనతాపార్టీ కిసాన్‌మోర్చ జిల్లా అద్యక్షులు చేవూరు వినయ్‌నారాయణ ఆద్వర్యంలో బుచ్చిరెడ్డిపాళెం పురవీధులలో 5 వందల మంది విద్యార్ధులతో 3 వందల అడుగల భారీ జాతీయ జెండా మరియు త్రివర్ణ పతాకాలతో ర్యాలి జరిగింది.ఈ ర్యాలీలో బుచ్చిరెడ్డిపాళెం తహసిల్దారు అంబటి వెంకేశ్వర్లు, ప్రవేటు విద్యా సంస్దల జిల్లా అద్యక్షులు నేలనూతల శ్రీదర్, పాల్గోన్నారు.బుచ్చిరెడ్డిపాళెం పార్కు సెంటర్ నుండిగాందీ బొమ్మ వారకు ర్యాలీ నిర్వహించి గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## తహసిల్దారును కలిసిన చేనేత సొసైటీ నాయకులు



**బుచ్చి ఆగష్టు 14 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం తహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లును కౌన్సిలర్ వైష్ణవి, టిడిపి, చేనేత సొసైటీ నాయకులు తాళ్లనర సింహస్వామి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు శాలువాకప్పి సత్కరించారు. ఇండ్ల స్దలాలు, పలు రెవిన్యూ సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించే విధంగా కృషి చేయాలని వారు తహసిల్దాని కోరారు.

## నేడు వంద అడుగుల జాతీయ జెండా ఆవిష్కరణకు ప్రజలు తరలిరావాలి !



**కావలి, ఆగస్టు 14 ప్రభాతవార్త :** వంద అడుగుల ఎత్తులో కావలి పట్టణంలో ఏర్పాటు చేస్తున్న జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ప్రజలు, విద్యార్థులు వేలాదిగా తరలిరావాలని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. కావలి ముసునూరులోని టిడిపి కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కావలి పట్టణ నడిబొడ్డున అన్న క్యాంటిన్ ఎదురుగా ఆగస్టు 15వ తేది స్వాతంత్ర్యం రోజున ఉదయం 10.30 గంటలకు జాతీయ జెండాను ఆవిష్కరించడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. కావలి పట్టణానికి ఒక గుర్తింపు తేవాలన్నదే తన అభిమతమన్నారు. విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరిలో జాతీయ భావం పెంపొందేలా వంద అడుగుల జాతీయ జెండా స్థూపాన్ని నిర్మించామన్నారు. ప్రతి ఒక్కరు ఈ ప్రదేశాన్ని సందర్శించేలా ఐ లవ్ యు కావలి అన్న సెల్ఫీ పాయింట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు, జాతిపిత మహాత్మా గాంధీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడుతో పాటు తదితర నేతల ఫోటోలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 1955 నుండి నేటి వరకు పనిచేసిన ఎమ్మెల్యేల ఫోటోలు కూడా ఏర్పాటు చేశామన్నారు. ఒక ప్రత్యేకతను సంతరించుకునేలా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. జాతీయ జెండా ఏర్పాటు చేస్తున్న ప్రదేశంలో మంత్రి నారా లోకేష్ గత టిడిపి పాలనలో అమృత పథకం పైలాన్‌ను స్థాపించడం జరిగిందన్నారు. వైసిపి పాలనలో అమృత పథకం పైలాన్ స్థూపాన్ని రాత్రికి రాత్రి వైసిపి నేతలు ధ్వంసం చేశారన్నారు. వాటి ఆధారాలు మాఫీ చేసేందుకు ధ్వంసం చేసిన వాటిని మందాటి చెరువులో వేయడం జరిగిందని తెలిపారు. ఈ పథకం స్థూపం కూల్చిన చోటనే నిర్మించాలనే ఉద్దేశంతో జాతీయ జెండా స్థూపాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ ప్రదేశంలో వాటర్ ఫాల్స్, కలర్ ఫుల్ లైటింగ్, సిట్టింగ్ పాయింట్‌తో కావలికి ఒక ఐకానిక్ ప్లేస్‌గా అందరిని ఆకర్షించే విధంగా రూపొందించడం జరిగిందన్నారు. ఈ ప్రదేశంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కనీవినీ ఎరుగని రీతిలో పెద్దఎత్తున పాఠశాలల విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారన్నారు. కావలి నియోజకవర్గంలోని ప్రజలు, విద్యార్థులు వేలాదిగా తరలివచ్చి వంద అడుగుల జాతీయ జెండా కార్యక్రమంలో పాల్గొనాలని ఎమ్మెల్యే దగుమాటి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కావలి పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎయంసి చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు, గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, పోతుగంటి అలేఖ్య, కుందుర్తి కిరణ్, ఆలా శ్రీను, జనిగర్ల మనోహర్, జంపాని ప్రసాద్, విక్రమ్‌రెడ్డి, అల్వార్, ఎ.వెంకటేశ్వర్లు, పులి రమేష్, రఫీ,జనసేన పట్టణ అధ్యక్షుడు పొబ్బా సాయివిఠల్ తదితరులు పాల్గొన్నారు.

## నిబద్ధతకు, నిరాడంబరతకు మారుపేరు మస్తాన్‌బాయ్



**కావలి రూరల్, ఆగస్టు 14 ప్రభాతవార్త :** నిబద్ధత, నిరాడంబరత, కార్యదీక్షకు మారుపేరు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ షక్ మస్తాన్ అని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. షేక్ మస్తాన్ 88వ జన్మదినోత్సవం కావలి పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో మాజీ మున్సిపల్ చైర్మన్, ప్రజా వైద్యులు డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడారు. షేక్ మస్తాన్ 88 సంవత్సరాల వయసులో కూడా 58 సంవత్సరాల వ్యక్తిగా అన్ని కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ అందరి మన్ననలు పొందుతున్నారన్నారు. ఇలాంటి వ్యక్తి సమాజానికి ఎంతో అవసరమన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా తెలుగుదేశం పార్టీకి ఎనలేని సేవలు చేసిన వ్యక్తి మస్తాన్ బాయ్ అని తెలిపారు.తన మిత్రుడు డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు చేత వందలాది ఉచిత మెడికల్ క్యాంప్‌లు పెట్టించి సేవ చేయించిన మస్తాన్ పుట్టిన రోజు కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా వుందన్నారు. భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటాలు చేస్తూ పేద వారికి పట్టెడన్నం పెట్టడం కోసం అందరూ సమానులే అనే నినాదాన్ని పునికి పుచ్చుకొని కమ్యూనిజం భావాలతో కావలికి ఎనలేని సేవలు మస్తాన్ చేశారని తెలిపారు. 1982 నుండి 1987 వరకు ఏ పార్టీ అండ లేకుండా ఇండిపెండెంట్‌గా గెలిచి అందరి మన్ననలు పొందారన్నారు. అను నిత్యం నెత్తిన టోపి పెట్టుకుని అల్లా దీవెనలతో కావలికి ఎనలేని సేవలు చేయడం జరిగిందన్నారు. మస్తాన్ బాయ్ ఆధ్వర్యంలో మేమంతా కూడా కావలి అభివృద్ధి కోసం, పేద,బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి మస్తాన్‌బాయ్‌ని దుశ్శాలువ, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు, పోతుగంటి అలేఖ్య, పట్టణ టిడిపి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుత్తికొండ కిషోర్‌బాబు, జ్యోతిబాబురావు, టిడిపి నాయకులు బొట్లగుంట శ్రీహరినాయుడు, నాయుడు రాంప్రసాద్, కండ్లగుంట మధుబాబునాయుడు, టిడిపి నాయకులు, మస్తాన్‌బాయ్ అభిమానులు పాల్గొన్నారు.

## దశదిన కర్మకు హాజరైన ఎమ్మెల్యే ఇంటూరి



**కందుకూరు, ఆగష్టు 14, ప్రభాతవార్త :** మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాద్రిపాలెంలో నవులూరి శ్రీ నివాసులు, వెంకటేశ్వర్లు(చిన్నబాబు) తల్లి సుశీలమ్మ ఇటీవల మరణించారు. బుధ వారం వారి స్వగృహంలో జరిగిన దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై సుశీలమ్మ చిత్రపటానికి శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, రావూరి రామకోటయ్యా, ఘట్టమనేని సుబ్బారావు, ఘట్టమనేని హరిబాబు, ఇతరులు పాల్గొన్నారు.

## ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన గునుకుల కిషోర్



**నెల్లూరు క్రైం, ఆగష్టు 14, ప్రభాతవార్త :** జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ జిల్లా ఎస్పి కృష్ణకాంత్‌ను బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో గంజాయి విక్రయాల గురించి ఎస్పి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం కిషోర్ మాట్లాడుతూ సిటిలో స్విగ్గీ ఆర్డర్ల కంటే వేగంగా గంజాయి డెలివరీ అవుతుందని వాట్సాప్‌లో ఒక మేసేజ్ పెడితే చాలు ఉన్న చోటికి రౌడీ మూకలు వచ్చి యువతకు గంజాయి అందజేస్తున్నాయని ఆరోపించారు. మత్తుకు బానిసలు అవుతున్న యువతను కాపాడాలని ఎస్పికి విన్నవించినట్లు తెలిపారు. గత ఐదేళ్లుగా సంతపేట పరిసర ప్రాంతాల్లో విరివిగా గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయని, ఆయా ఏరియాలో యువత పెడదోవ పడుతూ మత్తు పదార్థాలకు బానిసలై అటు ఇటు తిరిగే మహిళలకు ఇబ్బందికరంగా ఉందన్నారు. అవసరమైన చర్యలు తీసుకుని గంజాయి వినియోగాన్ని అమ్మకాన్ని అరికట్టవల్సిందిగా ఎస్పీని అభ్యర్థించామన్నారు. ఈ విషయంపై ఇన్వెస్టిగేషన్ జరుగుతుందని గంజాయిని పూర్తిగా అరి కట్టేందుకే చర్యలు తీసుకుంటున్నామని, ఫిర్యాదు చేసిన ఏరియాల్లో గస్తీ ముమ్మురం చేస్తాము. ఎస్పీ హామీ ఇచ్చారని పేర్కొన్నారు. శాంతి భద్రతలు కాపాడే విషయంలో ప్రజలకు ఎల్లవేళలా కార్యాలయంలో అందుబాటులో ఉంటున్నందున ఎస్‌పికి అభినందనలు తెలిపారు.

## విద్యాజ్యోతి స్కాలర్‌షిప్ స్కీమ్ పేరుతో స్కాలర్‌షిప్‌ల పంపిణీ



**నెల్లూరు అర్బన్, ఆగస్టు 14, ప్రభాతవార్త :** విద్యార్థులందరూ చదువును ఎక్కడా ఆపకుండా కొనసాగించినప్పుడే, జీవితంలో ఎలాంటి లక్ష్యం చేరుకోవాలనే ఆలోచనలు కలుగుతాయని జిల్లా కలెక్టర్ ఆనంద్ విద్యార్థులకు ఉద్బోధించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 5 నుండి 10వ తరగతి వరకు ప్రతిభ కనబరిచిన ఎస్సీ, ఎస్టీ బాలికలకు స్కాలర్‌షిప్ అందించడానికి కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో కెనరా బ్యాంక్ డా. బిఆర్ అంబేద్కర్ విద్యా జ్యోతి స్కాలర్షిప్ స్కీమ్ పేరుతో స్కాలర్షిప్‌ల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ స్కాలర్‌షిప్‌ను సద్వినియోగం చేసుకుని కష్టపడి చదవాలని సూచించారు. పాఠశాలల్లో బడి మానేశిన డ్రాపౌట్స్ సంఖ్యను తగ్గించడం, ఎస్సీ ఎస్టీ విద్యార్థుల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడం కోసం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశంగా కలెక్టర్ చెప్పారు. విద్యార్థులందరూ చదువును కొనసాగిస్తూనే, తాము జీవితంలో ఎలా స్థిరపడాలో లక్ష్యం నిర్దేశించుకోవాలని పిలుపునిచ్చారు. తొలుత లీడ్ డిస్టిక్ బ్యాంకు మేనేజర్ శ్రీకాంత్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమం కింద 2013 నుండి కెనరా బ్యాంక్ ఈ స్కాలర్షిప్‌ల పంపిణీ చేస్తుందని చెప్పారు. స్కూల్ డ్రాప్ అవుట్‌లను తగ్గించడం, బలహీన వర్గాల విద్యార్థులు విద్యను అభ్యసించడానికి ఈ స్కాలర్‌షిప్‌లు ఉపయోగపడతాయని చెప్పారు. గ్రామీణ, సెమీ అర్బన్, అర్బన్ ప్రాంతాలను కవర్ చేసే 52 పాఠశాల నుండి 312 ప్రతిభావంతులైన ఎస్సీ, ఎస్టీ బాలికల విద్యార్థులను ఈ స్కాలర్‌షిప్‌లకు ఎంపిక చేసినట్లు ఆయన చెప్పారు. ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లాలో మొత్తం రూ. 12.48 లక్షల స్కాలర్‌షిప్స్ ఒక్కో పాఠశాలకు రూ. 22000 అందించనున్నట్లు చెప్పారు. ఈ సంవత్సరం భారతదేశం అంతటా 7763 పాఠశాలలను కవర్ చేస్తూ 44742 మంది విద్యార్థులకు 18 కోట్ల రూపాయిలను పంపిణీ చేసినట్లు చెప్పారు. ఇప్పటి వరకు ప్రయోజనం పొందిన విద్యార్థుల సంఖ్య 139742, పంపిణీ చేయబడిన మొత్తం రూ. 64 కోట్లు అని కెనరా బ్యాంక్ రీజినల్ మేనేజర్ ఏ. నాగరాజు తెలియజేశారు. భారత ప్రభుత్వ డిజిటల్ చెల్లింపు చొరవను ప్రోత్సహించడానికి ఈ స్కాలర్‌షిప్ మొత్తాన్ని విద్యార్థుల ఖాతాలకు డైరెక్ట్ బెనిఫిట్ బదిలీ ద్వారా అమలు చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం డీబీటీ ద్వారా స్కాలర్‌షిప్ బదిలీ కోసం రూ. 12.48 లక్షల చెక్కును జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ ఎ. నాగరాజు, లీడ్ బ్యాంక్ మేనేజర్ టిఎస్ ప్రదీప్ కుమార్, డిఇఓ రామారావు, పిఓ సర్వశిక్ష అభియాన్ ఉషారాణి పాల్గొన్నారు.

## విజ్ఞాన్ విహార్ ఆధ్వర్యంలో హర్‌ఘర్ తిరంగా ర్యాలీ



**కందుకూరు, ఆగష్టు 14, ప్రభాతవార్త :** హర్ ఘర్ తిరంగా ర్యాలీలో భాగంగా కందు కూరు కోవూరు రోడ్డులోని విజ్ఞాన్ విహార్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు బుధవారం నిర్వహి ంచిన ర్యాలీలో విద్యార్థులు జాతీయ జెండాలతో దేశభక్తిని కొనియాడారు. దేశభక్తి నినాదాలతో స్థానిక ఓవీరోడ్డు పామూరు రోడ్డు నుండి ప్రభుత్వ ఆసుపత్రి మీదుగా ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీలో భా.జా,పా నియోజకవర్గ సమన్వయకర్త గట్టమనేని హరిబాబు, రాష్ట్ర కౌన్సిలర్ మెంబర్ జొన్నాదుల రాఘవయ్య, జిల్లా ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు జగన్నాథం వైకుంఠం సీనియర్ నాయకులు ముప్వల భూషయ్య, విజ్ఞాన్ విహార్ పాఠశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## లింగసముద్రం హైస్కూల్‌కు పూర్వ విద్యార్థి రూ.50వేలు వితరణ



**లింగసముద్రం(కందుకూరు), ఆగష్టు 14, ప్రభాతవార్త :** లింగసముద్రంలోని కమ్మిశెట్టి రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించి ఉన్నత చదువులు అనంతరం సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పని చేస్తూ ప్రస్తుతం విదేశాలలో ఉద్యోగం చేస్తున్న మద్దా శివన్నారాయణ పాఠశాల అభివృద్ధికి సహకరించేందుకు ముందుకు వచ్చారు. అందులో భాగంగా బుధవారం పాఠశాలకు వచ్చిన శివన్నారాయణ పాఠశాల ప్రధానోపాధ్యాయులతో మాట్లాడారు. పాఠశాలకు అవసరమైన వాటి గురించి చర్చించారు. అనంతరం శివన్నారాయణ రూ.50వేలు రూపాయలు చెక్కును ప్రధానోపాధ్యాయులు ఉమ్మడిశెట్టి మాధవరావుకు అందజేశారు. 1994 పదో తరగతి నందు విద్యనభ్యసించారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నేను చదువును ఇష్టంగా చదివానని, ఉపాధ్యాయులు చెప్పినవి చేస్తూ ఈ స్థితికి వచ్చానని పేర్కొన్నారు. హైస్కూల్‌లో అప్పటి ఆంగ్ల ఉపాధ్యాయులు శ్రీరాంమూర్తి ప్రభావం నాపైన ఎంతో ఉందని అన్నారు. ఉపాధ్యాయులకు దగ్గరగా ఉంటూ ఈ స్థాయికి చేరుకున్నానని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు చెప్పినవి శ్రద్ధగా విని భాగా ఇష్టంగా చదివి మీరు కూడా ఉన్నత స్థానానికి చేరుకోవాలని విద్యార్థులకు ఉద్బోధించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలలో చదివిన రోజులను గుర్తు చేసుకొని ఉన్నత స్థాయికి చేస్తున్న తరుణంలో తాను చదువుకున్న పాఠశాలకు సహాయం చేయాలని మంచి ఉద్దేశంతో శివన్నారాయణ ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. దాతలు సహకారం పాఠశాల అభివృద్ధికి దోహదపడుతుందని చెప్పారు. పాఠశాలలో చదువుకొని వివిధ హోదాల్లోనూ వివిధ స్థాయిలోనూ పని చేస్తున్న వారందరూ కూడా పాఠశాల అభివృద్ధిలో పాలుపంచుకోవాలని ఆయన కోరారు. అనంతరం శివన్నారాయణను ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు దుశ్శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాఠశాల పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు ఏ.నారాయణ, కే.ప్రభాకర్, ఎం.కొండయ్య, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## బాలికలు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలి



**కావలి, ఆగస్టు 14 ప్రభాతవార్త :** బాలికలు బాగా చదువుకొని క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కావలి సీనియర్ సివిల్ జడ్జి, లోక్‌అదాలత్ చైర్మన్ యం.శోభ తెలిపారు. హైకోర్టు ఆదేశాల మేరకు సీనియర్ సివిల్ జడ్జి పరిధిలో వున్న కలిగిరి, కొండాపురం, కావలిలో వున్న కస్తూరిబా బాలికల గురుకుల పాఠశాలలను బుధవారం న్యాయమూర్తి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ పాఠశాలలో వున్న బాలికలకు అందిస్తున్న ఆహార పదార్థాలు, శానిటేషన్, మంచినీటి సరఫరా, మెడికల్ కేర్, విద్యాబోధన తదితర అంశాలపై న్యాయమూర్తి క్షుణ్ణంగా పరిశీలించి అధ్యయనం చేశారు. బాలికలకు నాణ్యమైన ఆహారం, మెరుగైన విద్యను అందించాలని న్యాయమూర్తి శోభ టీచర్లను ఆదేశించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అంకితభావంతో చదువుకొని అనుకున్న లక్ష్యాల్ని చేరుకుని మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కెజిబివిఎస్ ప్రిన్సిపాల్స్, లీగల్ ఎయిడ్ మెంబర్, న్యాయవాది ఇసకల సాయిప్రసాద్, ఎఎస్ఐ రఘు, లోక్‌అదాలత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉలవపాడు మండలంలో ఆధార్ కేంద్రం లేక ప్రజలు అవస్థలు

**ఉలవపాడు, ఆగష్టు 14, ప్రభాతవార్త :** ఉలవపాడు మండలంలో ఆధార్ కేంద్రం లేకపోవడంతో ప్రజలు మూడు నెలల నుంచి అవస్థలు పడుతున్నారు. చిన్నారులకు కొత్తగా ఆధార్ కార్డు దరఖాస్తు చేయాలన్నా కొత్తగా పెళ్లి చేసుకుని వచ్చిన వారి చిరునామా మార్పులతో పాటు ఆధార్ కార్డులో తప్పులు ఒప్పులు సవరణలకు నియోజకవర్గమైన కందుకూరు, ఇతర మండలాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. తీరా అక్కడికి వెళ్ళాక ఇంటర్నెట్ మరియు ఇతర సాంకేతిక సమస్యలతో పనులు జరగడం లేదని మరియు ఇక్కడ పట్టణ ప్రజలతో పాటు ఇతర మండలాల ప్రజలు కూడా రావడంతో రద్దీ నెలకొంటుందని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఉలవపాడు మండలంలో ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఉలవపాడు మండల ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు.

## ఉలవపాడు డిగ్రీ కళాశాలలో హర్‌ఘర్ తిరంగ్



**ఉలవపాడు, ఆగష్టు 14, ప్రభాతవార్త :** ఉలవపాడు జీవీఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హర్ ఘర్ తిరంగ్ బుధవారం నాడు కళాశాల ఉన్నత విద్యాకమీషనర్ ఆదేశాల మేరకు స్వాతంత్ర్యం దినోత్సవ వేడుకల్లో భాగంగా బుధవారం కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ జీఎల్ సుధారాణి అధ్యక్షతన ఇంటింటికి జెండా పండుగ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొని నినాదాలతో ఇంటింటికి జెండా పండుగ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐక్యుఎసీ కోఆర్డినేటర్ డాక్టర్ సీహెచ్ మానిక్యరరావు, అర్ధశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఎం.బాబురావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సమాజాభివృద్ధిలో చదువే కీలకం



**లేగుంటపాడ(కోవూరు), ఆగష్టు 14 ప్రభాత వార్త :** సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే చదువు ఒక్కటే కీలకమని పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. లేగుంటపాడులోని ఉన్నత పాఠశాలలో పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా వచ్చిన బ్యాగ్‌లు, నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించే దిశగా ముందుకు సాగాలన్నారు. గత ప్రభుత్వం కేవలం ముఖ్యమంత్రి బొమ్మలు వేసుకునేందుకే ఉన్న డబ్బంతా సరిపోయింది తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. ప్రస్తుత తెలుగుదేశం పార్టీ పాలనలో ఒక ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టేలా ముఖ్యమంత్రి దృష్టి పెట్టారన్నారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యాపరంగా విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ పాఠశాలను కోవూరు నియోజకవర్గంలో మరింత ఆదర్శవంతంగా తీర్చిదిద్దేలా ప్రత్యేక ప్రణాళికలు కూడా రూపొందించడం జరిగిందన్నారు. సర్పంచ్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో గ్రామ సమస్యలు చెప్పుకుందామంటే తమ గ్రామంలో ప్రభుత్వం ద్వారా గ్రామ సభలు జరిగిన దాఖలాలు లేవన్నారు. ప్రస్తుతం కోవూరు ఎమ్మెల్యేగా వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఘన విజయం సాధించిన తర్వాత తొలిసారిగా తమ గ్రామంలో అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్నానని, ఇందుకు గ్రామం తరపున వేమిరెడ్డి దంపతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేస్తున్నానన్నారు. గత 40 సంవత్సరాలుగా తమ గ్రామంలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. అదేవిధంగా జాతీయ రహదారి నుంచి ఇనమడుగు మీదుగా వచ్చే రహదారి నిర్మాణానికి పార్లమెంట్ సభ్యులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా సర్పంచ్ కోరారు.ఈ కార్యక్రమంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, సర్పంచ్‌లు అమరావతి, వై. విజయ, పార్టీ సీనియర్ నేతలు కోడూరు కమలాకర్‌రెడ్డి, దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి, నేతలు సనత్‌రెడ్డి, శ్రీకర్‌రెడ్డి, సుజేష్‌రెడ్డి, బాల రవి, సుబ్బానాయుడు, శివారెడ్డి, రవీంద్రరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు నాగరాజు, సునీల్‌కుమార్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, మైనార్టీ నేతలు జమీర్, మసూద్, ఫిరోజ్‌ఖాన్‌తో పాటు బీజేపీ నాయకులు రాఘవేంద్ర, సుబ్బారావు, జనసేన నేతలు గుడి హరిరెడ్డి, మున్వర్ బాషా, అల్తాఫ్, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈలు గౌతమ్, లీలాప్రకాష్, ట్రాన్స్‌కో డీఈ సతీష్, వివిధ శాఖల ఏఈలు పరమేశ్వరలింగం, జగదీష్, మాధవయ్య, వెంకటేశ్వర్లు, మండల విద్యాశాఖ అధికారి -2 వై. చెంచులక్ష్మమ్మ, తహసీల్దార్ నిర్మలానంద బాబా, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రమణయ్య, వివిధ పార్టీ నాయకులు, కార్యకర్తలుపెద్ద సంఖ్యలో ు ఉన్నారు.

## సంపద సృష్టి కేంద్రాలు అందుబాటులోకి రావాలి




**ఉలవపాడు, ఆగష్టు 14, ప్రభాతవార్త :** అక్టోబర్ 2 గాంధీ జయంతి నాటికి ఉలవపాడు మండలంలోని సంపద సృష్టి కేంద్రాలు అందుబాటులోకి రావాలని ఎంపీడీఓ ఎస్.విజయ పేర్కొన్నారు. మండల కేంద్రమైన ఉలవపాడులో సంపద సృష్టి కేంద్రాలను సర్పంచ్‌లు, కార్యదర్శులు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. గ్రామాల్లో చెత్త సేకరించి తద్వారా గ్రామాల్లోని సంపద సృష్టి కేంద్రాల్లో రైతుల రసాయనిక ఎరువులు వాడకుండా తమ పొలాల్లో ప్రకృతి సేంద్రియ వ్యవసాయానికి దోహదపడేలా సంపద సృష్టి కేంద్రాలు అందుబాటులోకి తేవాలని వారు తెలిపారు.

## పొన్నలూరు గ్రంధాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి కాసు



**ఉలవపాడు, ఆగష్టు 14, ప్రభాతవార్త :** ప్రకాశం జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి పొన్నలూరు శాఖా గ్రంధాలయాన్ని 2023-24 సంవత్సరానికి సంబంధించిన వార్షిక తనిఖీ నిర్వహించారు. గ్రంధాలయంలో పరిపాలనా సంబంధమైన విషయాలు సూచించారు. అనంతరం ఉలవపాడు శాఖా గ్రంధాలయానికి అనుబంధంగా పని చేస్తున్న చాకిచర్ల బుక్ డిపాజిట్ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. అందులో పని చేస్తున్న వారికి చాలా సలహాలు, సూచనలు జారీ చేస్తూ బుక్ డిపాజిట్ సెంటర్ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు.

## ఇరిగేషన్ కాలవను కాపాడండి-నిరాధారమైన ఆరోపణలు చేయడం తగదు



**నెల్లూరు కార్పొరేషన్, ఆగష్టు 14, ప్రభాతవార్త :** నెల్లూరు పొగతోట లోని మేధా హాస్పిటల్ సమీపంలోని ఇరిగేషన్ కాలువ మీద అక్రమ కట్టడం కడుతున్నారని అధికారులకు ఫిర్యాదులు చేసినందున లీలా మోహన్,నాగేంద్రలపై నిరాధారణమైన ఆరోపణలు చేయడం తగదని వారు పేర్కొన్నారు.బుధవారం నెల్లూరు జిల్లా జర్నలిస్ట్ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పొగతోటలోని ఇరిగేషన్ కాలువ పై అక్రమంగా నిర్మిస్తున్న భవన యజమాని ప్రెస్ మీట్ పెట్టి తమ పైన అవసరమైన,నిరాధారమైన ఆరోపణలు చేశారని పేర్కొన్నారు.తమ మీద తన పార్టీ మీద ఇటువంటి నిరాధార ఆరోపణలు చేయడం మంచి పద్ధతి కాదు అని తెలిపారు.30 అడుగుల కాలవను ఆక్రమించుకోవడమే కాకుండా అక్రమంగా రిజిస్ట్రేషన్ కూడా చేయించుకుని రెండు అంతస్తులు గృహాన్ని కడుతున్నాడని దీనివలన సమీపంలో ఉన్న గాంధీ బొమ్మ,యడ్ల వారి వీధి,తిప్పరాజు వారి వీధి,కలెక్టర్ కార్యాలయం వద్ద వర్షం వచ్చినప్పుడు మూడు అడుగుల నీరు నిలబడుతుందని ప్రజాప్రయోజనం కోసం ఈ కార్యక్రమం చేస్తున్నప్పటికీ అవరోధాలు కల్పిస్తున్నారని లక్ష రూపాయలు నగదు డిమాండ్ చేసినట్టుగా నిందలు వేస్తున్నారని వారి వద్ద ఆధారాలు ఉంటె నిరూపించుకోవాలని సవాలు విసిరారు.ఈ సమావేశంలో నాయకులు పాల్గొన్నారు.

## సీతారామపురంలో సర్వసభ్య సమావేశం



**సీతారామపురం ఆగష్టు 14 ప్రభాతవార్త** సీతారామపురం మండలాధ్యక్షురాలు చింతంరెడ్డి పద్మావతి అధ్యక్షతన బుధవారం స్ధానిక మండల పరిషత్ కార్యక్రమంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పలు అంశాలపై అధికారులు చేపట్టిన అభివృద్ది కార్యక్రమాల గురించి సమావేశంలో వివరించారు. ఈకార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపిడిఒ చంద్రశేఖర్‌రావు, ఇఒ పిఆర్‌డి బార్గవి, వైస్ ఎంపిపి శారమ్మ, ఎంపిటిసిలు తమ్మిశెట్టి వెంకటసుబ్బమ్మ, చప్పిడి వెంకటమ్మ, దుగ్గిరెడ్డి లక్ష్మీకాంతమ్మ, సర్పంచ్‌లు దుర్గా ప్రసాద్‌యాదవ్, సర్పంచ్ రామచంద్రయ్య, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## కావలి బ్రాహ్మణ మహాసంఘం యాచకులకు వస్త్రాలు పంపిణీ




**కావలి రూరల్, ఆగస్టు 14 ప్రభాతవార్త** కావలి బ్రాహ్మణ మహాసంఘం ఆధ్వర్యంలో బుధవారం కావలి పాతవూరులోని శంకరమఠం వద్ద వున్న 45 మంది పురుష యాచకులకు పంచ, టవల్, మహిళా యాచకులకు రెండు చీరలు, భోజన ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ మహాసంఘం అధ్యక్షులు పి.వి.ఎస్.ప్రసాద్, అసోసియేట్ ప్రెసిడెంట్ యం.చంద్రశేఖర్, వైస్ ప్రెసిడెంట్ టి.వెంకటేశ్వర్లు, జి.వి.సుబ్రమణ్యం, జాయింట్ సెక్రటరీలు టి.రమేష్, ఎస్.రవికుమార్ శర్మ, కసవరాజు శ్రీనివాసరావు, కోశాధికారి ఆర్.వి.కళాధర్‌రావు, శంకరమఠం అర్చకులు మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## మారెంరెడ్డి పల్లి గ్రామసభపై విచారణ జరపాలి



**సీతారామపురం ఆగష్టు 14 ప్రభాతవార్త :** సీతారామపురం మండలంలోని మారంరెడ్డిపల్లి గ్రామంలో ఈ నెల 7వ తేది జరిగిన గ్రామ సభను ఉద్దేశపూర్వకంగా తప్పుదారిపట్టించారని మారంరెడ్డిపల్లి గ్రామస్తులు తహసిల్దారు కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతు ఉద్దేశ పూర్వకంగా తహసిల్దారు, వీఆర్ఓ చేసిన తప్పులను కప్పి పుచ్చుకోవడానికి సచివాలయంలో సమావేశం ఏర్పాటు చేయకుండా చంద్రారెడ్డి అడుగులకు మొడుగులు వత్తుతో అతని కుట్రలో భాగమైయ్యారని ఆరోపించారు. విచారణ చేయవల్సింది తహసిల్దారు, వీఆర్ఓల తప్పిదాలపై పై అధికారులతో విచారణ డిమాండ్ చేస్తున్నామని అన్నారు. మాదిగ చాకలిలో మాన్యం భూమి పరస్పరం మార్చుకొని సాగు చేసుకుంటు హక్కులు కలిగి ఉన్నామని వారు తెలిపారు. చాలా సార్లు సాగు చేసిన భూమిని సాగు చేయలేదని గ్రామ సభలో చెప్పి స్తున్నారని వారు వాపోయారు. ఈకార్యక్రమంలో మారంరెడ్డిపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

## 30 రకాల విత్తనాలతో అధిక దిగుబడులు



**కావలి రూరల్, ఆగస్టు 14 ప్రభాతవార్త :** 30 రకాల విత్తనాలతో అధిక దిగుబడులు పొందేందుకు కావలి రూరల్ మండలం కొత్తపల్లి గ్రామం నందు వై.మాల్యాద్రి ఎల్2 అనే రైతు ఆరు ఎకరాల పొలంలో పియండిఎస్ 30 రకాల విత్తనాలను డిపియం మాలకొండయ్య ఆధ్వర్యంలో బుధవారం చల్లడం జరిగింది. ఈ సందర్భంగా డిపియం మాలకొండయ్య మాట్లాడుతూ పియండిఎస్ 30 రకాలు ఒక ఎకరానికి 13 కిలోలు భూమిలో చల్లుకోవడం వల్ల కలుగు ప్రయోజనాల గురించి రైతులకు వివరిస్తూ సాయిల్‌లో వచ్చే మార్పులు, దిగుబడి జీవవైవిద్యం, పోషకాలు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీహరి, శ్రీనివాసులు, పురుషోత్తం, భవాని, కళావతి, నాగేంద్ర, ప్రభాకర్, రైతులు, మహిళా రైతులు పాల్గొన్నారు.

## సంయుక్త నృత్య కళానిలయం చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**కావలి, ఆగస్టు 14 ప్రభాతవార్త** : కావలి పట్టణంలోని శ్రీనివాస కళ్యాణమండపంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా బుధవారం సంయుక్త నృత్య కళానిలయం ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ నృత్య కళానిలయం చిన్నారులను ఎమ్మెల్యే ఆశీర్వదించారు. జాతీయ భావాన్ని ప్రతి ఒక్కరు పెంపొందించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కావలి పట్టణ నడిబొడ్డున ఏర్పాటు చేసిన వంద అడుగుల జాతీయ జెండా స్థూపం, సెల్ఫీ పాయింట్లను, నాయకుల చిత్రమాలికలను సందర్శించి ఆనందం పొందాలని ఆయన తెలిపారు. రోహిణీ ఆక్వా అధినేత, టిడిపి నేత వేలూరు జయచంద్రనాయుడు, టిడిపి నేతలు పోతుగంటి అలేఖ్య, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు, వివిధ సంఘాల బాధ్యులు చాకలకొండ శారద, టిడిపి పట్టణ మహిళా అధ్యక్షురాలు అర్షియాబేగం, వైసిపి నేత గంధం ప్రసన్నాంజనేయులు, డాక్టర్ సతీష్, టిడిపి నేతలు తిరివీధి ప్రసాద్, సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర తదితరులు పాల్గొన్నారు. చిన్నారుల నృత్య ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డిని ఘనంగా సత్కరించారు.

## కావలిలో స్వాతంత్ర దినోత్సపు ర్యాలీ




**కావలి, ఆగస్టు 14 ప్రభాతవార్త :** కావలి పట్టణ పాతవూరు పురపాలక సంఘ ఉన్నత పాఠశాలకు చెందిన ఎన్‌సిసి క్యాడెట్స్ బుధవారం కావలి పట్టణంలో 'బోలో భారత్ మాతాకీ జై ' అంటూ నినాదాలతో కూడా భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని పురవీధులలో సాగిన ఈ ర్యాలీ దేశభక్తిని చాటిచెప్పింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్బారావు మాట్లా డారు. ఎన్‌సిసి క్యాడెట్స్ నిర్వహించిన ఈ ర్యాలీ వల్ల పట్టణ ప్రజల్లో దేశం పట్ల అవగాహన, చైతన్యం, దేశభక్తి పెంపొందుతాయన్నారు. ఈ ర్యాలీలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎయంసి చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు, టిడిపి నేత తిరివీధి ప్రసాద్, ఎన్‌సిసి అధికారి మస్తాన్‌వలి, ఉపాధ్యాయులు మధుసూదన్, దయాలత, రోశయ్య, కృష్ణవేణి, శిరీష, సుజాత, సునందని, రమేష్, శివలీల, సామాజిక కార్యకర్త మహేష్ పాల్గొన్నారు.

## కావలిలో తలసేమియా ఆసుపత్రి ఏర్పాటు ఎంతైనా హర్షణీయం



**కావలి, ఆగస్టు 14 ప్రభాతవార్త** కావలి లాంటి చిన్న పట్టణంలో తలసేమియా కేంద్రం ఏర్పాటు కావలి పట్టణానికే కాకుండా పరిసర మండలాల ప్రజలకు, ప్రకాశం, కడప జిల్లాలోని వ్యాధిగ్రస్తులకు ఒక వరమని చెన్నై అపోలో చిన్నపిల్లల రక్త సంబంధిత వ్యాధుల నిపుణురాలు డాక్టర్ రమ్య ఉప్పుటూరి తెలిపారు. కావలి రెడ్‌క్రాస్ ఆహ్వానం మేరకు బుధవారం తలసేమియా డేకేర్ సెంటర్‌ను సందర్శించారు. రెడ్‌క్రాస్ ప్రతినిధులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. తలసేమియా ఒక జన్యు సంబంధితమైన వ్యాధి అన్నారు. ఎముక ములుగలో హిమోగ్లోబిన్ వుండే ఎర్ర రక్తకణాలు ఉత్పత్తి నిలిచిపోవడాన్ని తలసేమియా వ్యాధి అని అంటారన్నారు. బిడ్డకు జన్మనిచ్చే వారి వల్లే ఈ ప్రాణాంతకమైన వ్యాధి సంక్రమిస్తుందన్నారు. దీని ద్వారా జన్యు వాహకులైన తల్లిదండ్రులకు (తలసేమియా మైనర్) జన్మించే బిడ్డల్లో పాతిక శాతం మంది పుట్టుకతోనే వ్యాధిగ్రస్తులయ్యే (తలసేమియా మేజర్) అవకాశం వుందని తెలిపారు. సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ లెక్కల ప్రకారం ప్రపంచంలో 4.5 శాతం మంది చిన్నారులు ఈ వ్యాధితో బాధపడుతున్నారన్నారు. భారతదేశంలో 3 కోట్ల 50 లక్షలకు పైగా తలసేమియా బారనపడ్డారని గణాంకాలు చెబుతున్నాయన్నారు. ఈ వ్యాధిగ్రస్తులైన పిల్లలకు ప్రతి మూడు వారాలు కానీ నెలకు ఒకసారి కానీ రక్తం ఎక్కించాలన్నారు. కావలి తలసేమియా కేంద్రం నిర్మాణం, రక్త కేంద్ర పనితీరు అద్భుతమని ఆమె ప్రశంసించారు. తన సహకారం, సలహాలు ఈ కేంద్రానికి ఎల్లప్పుడు అందిస్తానని ఆమె హామీ ఇచ్చారు. రెడ్‌క్రాస్ రక్త కేంద్రం కన్వీనర్ డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడుతూ ప్రముఖ రొటేరియన్ అనికేపల్లి రమేష్‌రెడ్డి భారీ విరాళం, పట్టణ వదాన్యుల సహకారంతో దాదాపు 50 లక్షల రూపాయలు వెచ్చించి ఈ ప్రాజెక్టు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రముఖ చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ శ్రీధర్ స్వచ్ఛందంగా ప్రధాన వైద్యాధికారిగా వుండటానికి అంగీకారం తెలిపారన్నారు. కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డాకారపు రవిప్రకాష్ మాట్లాడుతూ సెప్టెంబరు 15వ తేది నుండి తలసేమియా వ్యాధి వున్న బాలలకు ఉచితంగా రక్త మార్పిడి ప్రక్రియ ప్రారంభిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో రెడ్‌క్రాస్ కోశాధికారి, జిల్లా రెడ్‌క్రాస్ సభ్యుడు కలికి శ్రీహరిరెడ్డి, తలసేమియా కేంద్రం కన్వీనర్ కె.హరినారపరెడ్డి, వైద్యాధికారి డాక్టర్ శ్రీధర్, నిర్వహణ కమిటీ సభ్యులు సౌందర్య దీపిక, నందనవనం సీతాలక్ష్మి, బెజవాడ ప్రసన్నకుమార్, ఐ.రాజశేఖర్, టీం సేవియర్స్ ప్రణీత్, భార్గవ రక్త కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ రమ్య ఉప్పుటూరిని ఘనంగా సత్కరించారు.

## 78వ స్వాతంత్ర్య దినోత్సవ ర్యాలీ




**బుచ్చి ఆగష్టు 14 ప్రభాతవార్త :** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని నారాయణపురం ప్రాథమిక పాఠశాలలో గురువారం డాక్టర్ చీదరాల చెన్నయ్య ఆధ్వర్యంలో విద్యార్దులకు గేమ్స్, క్విజ్ ఎలుక్యూషన్, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. అనంతరం గ్రామంలో జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించి ఇంటింటికి జాతీయ జెండాలను పంపిణీ చేశారు. టీచర్ కల్పన నేతృత్వంలో త్రివర్ణ పతాకం విశిష్టతను తెలిపే దేశభక్తి గీతానికి విద్యార్ధినిలుచేసిన నృత్య ప్రదర్శన అందరిని అలరించింది. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతు విద్యార్దులలోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. అలాగే వివిధ ప్రతిభా పోటీలలో గెలుపొందిన వారికి ఆగష్టు 15 వ తేది బహుమతి ప్రధానం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో నూతన పేరెంట్స్ కమీటి చైర్మన్ మోర్ల గోవర్దన్ కమీటి సభ్యురాలు రామారావు, వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రామమూర్తిపేట మున్సిపల్ పాఠశాల నందు దుప్పట్లు పంపిణీ



**కావలి రూరల్, ఆగస్టు 14 ప్రభాతవార్త** కావలి రామమూర్తిపేట మున్సిపల్ ప్రాథమిక పాఠశాల నందు పాఠశాల కోఆప్షన్ సభ్యులు హరినారపరెడ్డి మనుమడు కె.నవధీర్‌రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా విద్యార్ధిని, విద్యార్ధుల సమక్షంలో కేక్ ను కట్ చేశారు. విద్యార్ధులకు కేక్, చాక్లెట్లు పంచి పెట్టి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. అనంతరం విద్యార్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. హరినారపరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్దగా చదువుకొని క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చినట్లయితే భవిష్యత్‌లో మరింత సహాయం అందజేయడం జరుగుతుందని తెలిపారు. 12వ వార్డు టిడిపి ఇన్‌చార్జ్ దావులూరి దేవ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.వి.కిషోర్, ఉపాధ్యాయిని కె.రాజ్యలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్‌కి భూమి పూజ



**సీతారామపురం ఆగష్టు 14 ప్రభాతవార్త** సీతారామపురంలోని హరిజనవాడలో ఎంపిపి నిధులతో చేపడుతున్న వాటర్ ప్లాంట్ నిర్మాణానికి బుధవారం ఎంపిపి చింతంరెడ్డి పద్మావతి సర్పంచ్ కొడవటి కంటి భాగ్యమ్మలు భూమి పూజ నిర్వహించారు. ఈకార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు పెద్ద పులి హైదర్‌వలి, బసినేనిపల్లి సర్పంచ్ విజయమ్మ, పంచాయితీ కార్యదర్శి జీవన్, వార్డు మెంబర్ దంతిక జైపాల్, పిడితల ఓబులేసు, స్ధానిక నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## జూనియర్ డాక్టర్‌ని అత్యాచారం చేసి హత్య చేసిన నేరస్తులను కఠినంగా శిక్షించాలి

**కావలి రూరల్, ఆగస్టు 14 ప్రభాతవార్త** కొల్‌కత్తాలోని గవర్నమెంట్ మెడికల్ కళాశాలలో పిజి రెండవ సంవత్సరం చదువుతున్న వైద్య విద్యార్థినిని అత్యంత దారుణంగా హింసించి అత్యాచారం చేసి హత్య చేసిన నేరస్తులను కఠినంగా శిక్షించాలని స్త్రీ విముక్తి సంఘటన జిల్లా కార్యవర్గ సభ్యురాలు ఎల్.శ్యామల డిమాండ్ చేశారు. వైద్య విద్యార్థిని 36 గంటల పాటు డ్యూటీ చేసి విశ్రాంతి కోసం వెళ్లిన ఆమెపై హాస్పిటల్ ఆవరణలోని సెమినార్ హాలులో ఈ ఘోరమైన దురాగతానికి పాల్పడ్డారంటే మహిళల భద్రత ఎంత ప్రశ్నార్ధకంగా వుందో అర్ధమవుతుందని తెలిపారు. నిరంతరం ప్రమాదాల అంచున ఎలాంటి రక్షణ లేని వాతావరణం మధ్య వున్న పనిచేస్తున్న మహిళలకు ఎలాంటి రక్షణ కల్పంచలేని పాలకుల ఘోర వైఫల్యం మరొక సారి వెల్లడైందని తెలిపారు. కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా విధానాన్ని అమలు చేస్తున్న పాలకులు ప్రభుత్వ వైద్య వ్యవస్థ పట్ల దారుణమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని తెలిపారు. ఈ అంశాలన్ని కూడా ప్రభుత్వ హాస్పిటల్స్‌లో అభద్రతా వాతావరణానికి, డాక్టర్‌పై దాడులకు కారణమని తెలిపారు. ఇలాంటి ఘటనలు జరగకుండా మహిళా వైద్యుల, ఉద్యోగుల రక్షణ కోసం ప్రభుత్వాలు నిర్దిష్టమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఘటనలు జరిగినప్పుడు మాత్రమే ప్రభుత్వాలు స్పందించడం కాకుండా మహిళలపై హింసాత్మక దాడులకు కారణమవుతున్న నేరస్తులను శిక్షించాలని కోరారు. మహిళలపై హింసను ప్రేరేపించే మద్యం, మత్తు పదార్దాలు, ఫోర్న్ సైట్‌లను నిషేధించాలని తెలిపారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో, వైద్యశాలలో మహిళా వైద్యుల, నర్సుల, ఉద్యోగుల రక్షణ కోసం ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## హర్‌ఘర్ తిరంగ ర్యాలీ



**సీతారామపురం ఆగష్టు 14 ప్రభాతవార్త** హర్‌ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బుధవారం ఎంపిపి చింతంరెడ్డి పద్మావతి ఆధ్వర్యంలో స్ధానిక మండల పరిషత్ కార్యలయం నుండి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలలో భారత్‌మాతాకి జై అంటు నినాదాలు చేసి స్వాతంత్ర్యం కోసం పోరాడిన స్వాతంత్ర సమరయోధుల పోరాట ఫలితాలను గుర్తు చేసుకుంటు ముందుస్తుగా 78 స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ప్రతి ఒక్కరు దేశ భవిష్యత్తు కోసం పనిచేసి స్వాతంత్ర పోరాట యోధులను గుర్తించుకొని వారి అడుగు జాడలలో నడవాల్సిన బాద్యత అందరిపైన ఉందని పలువురు మాట్లాడారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపిపి నేలటూరు సారమ్మ, సీతారామపురం సర్పంచ్ కొడవటి కంటి భాగ్యమ్మ, బసినేని పల్లి సర్పంచ్ పల్లి విజయమ్మ, ఎంఇఒ మస్తాన్ వలి, పలువురు ఎంపిటిసిలు సర్పంచ్‌లు , అధికారులు పాల్గొన్నారు.

## ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న యువకుడు





**వింజమూరు, ఆగస్ట్ 14 ప్రభాతవార్త:** వింజమూరు మండలం కాటేపల్లి పంచాయతీ పరిధిలోని మాధవన గర్‌కు చెందిన బ్రహ్మయ్య-ప్రభావతిల కుమారుడు హరీష్ (23) మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో సెల్ఫీ వీడియోతీ సుకొని ఇంట్లోని ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొని మృతిచెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు హరీష్ ఆత్మకూరులో ఐటిఐ చదువుతున్న సమయంలో సంగం ప్రాం తానికి చెందిన భారతితో పరిచయం ఏర్పడింది. ఒకరి నొకరు కుటుంబ సభ్యులను ఒప్పించి నాలుగు నెలల క్రితం జొన్నవాడ ఆలయంలో కులాంతర వివాహం చేసుకున్నారు. అప్పటి నుండి మాధవనగర్‌లో హరీష్ -భారతి కాపురం ఉంటున్నారు. ఈక్రమంలో భారతి వేరొక కాపురం పెట్టాలని భర్తతో చెబుతుండడంతో హరీష్ వేరే కాపురానికి నిరాకరించారు. దాంతో ఇంట్లో చిన్నిపాటి మనస్పర్ధలు వస్తుండేవన్నారు. ఈక్రమంలో మంగళవారం భారతి వింజమూరుకు రావడంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో సెల్‌ఫోన్‌లో సెల్ఫీ వీడియోతీసుకొని " అమ్మా-నాన్న క్షమించండి, ఈ జీవితం నాకు వద్దు, భారతి ఆమెతల్లి చెప్పే మాటలు విని నన్ను టార్చర్ పెడుతుందంటూ" తెలిపి హరీష్ ఉరివేసుకున్నాడని కుటుంబ సభ్యులు తెలిపారు. తమ బిడ్డ మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు.

## చాంద్‌బాషా మృతికి రావిపాటి సంతాపం



**వింజమూరు, ఆగస్ట్, 14 ప్రభాతవార్త:** వింజమూరు పంచాయతీ పరిధిలోని గంగమిట్ట ప్రాంతానికి చెందిన పూలకొట్టు చాంద్‌బాషా (35) అనారోగ్యంతో చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. చాంద్‌బాషా మృతిదేహాన్ని ఎమ్మెల్యే బావమరిది రావిపాటి సాంబయ్య, సొసైటీ మాజీ చైర్మెన్ జూపల్లిరాజారావ్, మాజీ కోఆప్షన్ మెంబర్ షేక్ సుభానిలు బుధవారం గంగమిట్టకు వెళ్ళి చాంద్‌బాషా కుటుంబాన్ని పరామర్శించి ఆయన భౌతిక కాయానికి నివాళులర్పించారు. ఈసందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ టిడిపి అండగా ఉంటుందని, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చాంద్‌బాషా కుటుంబానికి అండగా ఉంటారని తెలిపారు. ఈకార్యక్రమంలో భోజనపు ఆనంద్, గోసు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాతో విద్యార్ధుల ర్యాలీ



**సైదాపురం, ఆగష్టు 14, ప్రభాతవార్త** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఇన్‌ఛార్జ్ ఎంపీడీఓ పురుషొత్తం శివకుమార్ ఆధ్వర్యంలో సైదాపురంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్ధులు హైస్కూల్ నుండి స్ధానిక హాస్పిటల్ సర్కిల్ వరకు జాతీయ జెండాను ఎగురవేస్తూ ర్యాలీ నిర్వహించారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధులు గురించి విద్యార్ధినీ, విద్యార్ధులు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ ఏడుకొండలు, ఎంఈఓలు దయాకరరావు, సురేఖ, ప్రధానోపాధ్యాయులు వాసుదేవరావు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి వేమిరెడ్డిని వివాహానికి ఆహ్వానించిన గూడా



**వింజమూరు, ఆగస్ట్ 14 ప్రభాతవార్త:** వింజమూరు మండల టిడిపి మాజీ కన్వీనర్ గూడా నరసారెడ్డి కుమారుడు నరేంద్రరెడ్డి వివాహానికి హాజరుకావాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని నెల్లూరు ఆయన స్వగృ హంలో కలిసి ఆహ్వానించారు. ఎంపి స్పందించి ఖచ్చితంగా హాజరవుతానని తెలిపారు. గూడాతోపాటు జిల్లాపరిషత్ మాజీ చైర్మెన్ చెంచలబాబు యాదవ్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చెంచలబాబు యాదవ్, మాజీ ఎఫ్‌సిఐ డైరెక్టర్ అంకినపల్లి ఓబులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బదిలిపై వెళుతున్న ఎంపిడిఒకి ఘన సన్మానం



**వరికుంటపాడు, ఆగస్ట్14, ప్రభాతవార్తః** సాదారణ ఎన్నికల నిర్వహణలో భాగంగ వరికుంటపాడు ఎంపిడిఒగ తోట వెంకటకృష్ణ కుమారి విధులు నిర్వహించి తిరిగి బదిలీపై పల్నాడు జిల్ల ఎద్దనపూడి ఎంపిడిఒగ వెళుతున్న ఆమెను బుధవారం తెలుగుదేశంపార్టీ నేతలు పంచాయతి కార్య దర్శులు కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది శాలువలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్బంగ తెలుగుదేశంపార్టీ మండల అద్యక్షుడు చంద్ర మధుసూదన్‌రావు మాట్లాడుతు ఎంపిడిఒగ వెంకటకృష్ణకుమారి మూడు నెలల్లోనే మండలంలో జరుగుతున్న అభి వృద్దిపనులు సర్వేలలో జిల్లా స్థాయిలో మంచి స్థానంలో నిలిచిందన్నారు. ఆమె సేవలు మరింత వరికుంటపాడు మండలానికి అందాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఎఒ వేణుగోపాల్, ఇఒఆర్‌డి సికిందర్ టిడిపి నేతలు చంద్ర వెంకయ్య, ముజ్జే లక్ష్మీనారాయణ, బోకా మహేష్ నాదెండ్ల రాజేంద్ర, తెల్లగొర్ల వెంకటయ్య, ఆరెకొండ వెంకటరత్నం, వేమూరి మధుసూదన్‌రావు, మాలకొండారెడ్డి, తిరుపతిరెడ్డి, సుబ్బారావు, మైనంపాటి కొండయ్య, జడదేవి గ్రామ సర్పంచ్ కామేపల్లి పద్మజ, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా హోమాలు



**కోవూరు, ఆగస్టు 14 ప్రభాతవార్త :** కోవూరులోని శాంతినగర్ 4వ వీధిలో నూతనంగా నిర్మించిన షిరిడీ సాయి మందిరంలో బుధవారం రుత్వికుల పర్యవేక్షణలో హోమం కార్యక్రమాలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. గురువారం మందిరంలో సాయిబాబా నూతన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అవినీతి, వివాద రహిత కోవూరు నా ధ్యేయం



**కోవూరు, ఆగస్టు 14 ప్రభాతవార్త** : కోవూరు నియోజకవర్గాన్ని అవి నీతి, వివాద రహిత నియో జకవ ర్గంగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన ధ్యేయమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరు మండలం లేగుంటపాడు గ్రామ పంచాయతీలో 35 లక్షల తో నిర్మించిన గ్రామ సచివాలయ నూతన భవనాన్ని ప్రారంభించ గా.. 79 లక్షల వ్యయంతో నిర్మాణం చేపట్టనున్న ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి, 6 లక్షల వ్యయంతో నిర్మాణం చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణానికి శిలాఫలకం పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గ ప్రజలు తమపై నమ్మకాన్ని పెట్టుకుని భారీ మెజార్టీతో గెలిపించారని, వారందరికీ ఎల్లవేళలా రుణపడి ఉంటానన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలనలో అభివృద్ధి , సంక్షేమం సమిష్టిగా కొనసాగుతుందన్నారు. ఇప్పటికే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను క్రమం తప్పకుండా నెరవేరుస్తూ ముందుకు సాగుతుందన్నారు. ఇప్పటికే కోవూరు నియోజకవర్గంలో ఎన్నికల్లో తాము ఇచ్చిన ప్రాధాన్యత క్రమంలో నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. అదేవిధంగా కోవూరు నియోజకవర్గంలో మండల కేంద్రమైన కోవూరులో మురికి కాలువల పూడికతీతకు తమ సొంత నిధులు 30 లక్షలు వెచ్చించి ప్రొక్లెయిన్ ద్వారా పూడికతీతకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. వర్షాకాలంలోగా ఈ పనులను పూర్తిచేసేలా ఇప్పటికే తగు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ప్రజలు కూడా తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముందుకు సాగుతా మన్నారు. రాజగోపాల్‌రెడ్డి లాంటి వ్యక్తి ఈ గ్రామానికి సర్పంచ్‌గా ఉండడం ప్రజలు చేసుకున్న అదృష్టమ న్నారు. ఇటువంటి వ్యక్తి కారణంగా మహాత్ముడు కన్న కలలు గ్రామాల్లో సాకారం అవుతాయన్నారు. ఇతర నియోజకవర్గాల నేతలు రాజగోపాల్‌రెడ్డిని స్పూర్తిగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. గ్రామాభివృద్ధే తప్ప వేరే ఆవగేషన్స్ ఏమీ ఈ సర్పంచ్‌కు ఉండవన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నేతలు చొరవ చూపి నప్పుడే అద్భుతమైన ఫలితాలు వస్తాయన్నారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి దంపతులను శాలువా,, బొకేలతో నేతలు ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, సర్పంచ్‌లు అమరావతి, వై. విజయ, పార్టీ సీనియర్ నేతలు కోడూరు కమలాకర్‌రెడ్డి, దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి, నేతలు సనత్‌రెడ్డి, శ్రీకర్‌రెడ్డి, సుజేష్‌రెడ్డి, బాల రవి, సుబ్బానాయుడు, శివారెడ్డి, రవీంద్రరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు నాగరాజు, సునీల్‌కుమార్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, మైనార్టీ నేతలు జమీర్, మసూద్, ఫిరోజ్‌ఖాన్‌తో పాటు బీజేపీ నాయకులు రాఘవేంద్ర, సుబ్బారావు, జనసేన నేతలు గుడి హరిరెడ్డి, మున్వర్ బాషా, అల్తాఫ్, పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## పంద్రాగస్టు వేడుకలకు సర్వం సిద్ధం



**కోవూరు, ఆగస్టు 14 ప్రభాతవార్త :** కోవూరులోని తాలూకా కార్యాలయ ప్రాంగణంలో ఈ నెల 15వ తేది కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆధ్వర్యంలో ఈ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేలా ఇప్పటికే చర్యలు చేపట్టారు. దీనికి సంబంధించి ఈ ప్రాంగణాన్ని పూర్తిస్థాయిలో ముస్తాబు చేశారు. కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించిన ప్రభుత్వ , ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ఈ వేడుకల్లో భాగస్వామ్యం అయ్యేలా అధికారులు, నేతలు ప్రత్యేక దృష్టి సారించారు. బుధవారం వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ ప్రాంగణంలో మార్చి ఫాస్ట్ ట్రైల్ రన్ నిర్వహించారు. కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ ప్రత్యేకంగా చొరవ తీసుకుని పార్టీ సీనియర్ నాయకులు సహకారంతో ఈ ప్రాంగణాన్ని అందంగా తీర్చిదిద్దేలా తగు చర్యలు చేపట్టారు.

